


# సలహా

**పి.యస్. నారాయణ పంతులు**

ఆ రోజు ఆదివారం కావటం మూలాన మాష్టారు ఇంటి దగ్గరే వున్నారు మాష్టారంటే నాకో సదభిప్రాయం వుంది. అందుక్కారణం మాష్టారు నాకప్పుడప్పుడిచ్చే సలహాలు. నేను సరిగ్గా మూడేళ్ళక్రితం ఇలాగే మాష్టార్ని సలహా అడిగాను నేను ఎస్.ఎస్.సి. పూర్తిచేశాక ఐ. టి. ఐ. లో జాయిన్ అవటమా, కాలేజీలో జాయిన్ అవటమాని అందుకు అప్పుడు మాష్టార్ని సలహా అడిగాను. అందుకాయన "చూడు రవీ, ఈ బియ్యేలు, ఎమ్మేలు కూడుపెట్టి, ఉద్యోగాలొచ్చే రోజులు పోయాయి.నామాట విని ఐ.టి.ఐలో జాయినవ్, టెక్నికల్ ఏదైనాతెల్సుంటే ఉద్యోగం పిల్చి ఇస్తారు" అన్నారాయన అప్పట్లో ఐ. టి. ఐకి, పెద్ద డిమాండ ఉండేదికాదు మా వూర్లోనే చాలామంది ట్రైనింగయి ఖాళీగా ఉంటున్నారు. అయి నప్పటికీ నేను ఐ టి ఐలోనే జాయినయ్యాను. ట్రైనింగయిపోగానే నాకు వైజాగ్‌లో ఉద్యోగం వచ్చింది. మళ్లా ఇప్పుడు ప్రైవేటు కంపెనీవాళ్లు హైదరాబాద్ రమ్మన్నారు. లేకపోతే నేను కాలేజిలో జాయిన్ అయివుంటే ఈ సరికింకా ఇంటర్ కంప్లీటయి వుండును. దాని ప్రయోజనం ఉండకపోవచ్చు. ఇప్పుడు నిషేపంలా ఐదువందలు జీతం వస్తోంది. పార్ట్‌టైం చేసుకుంటే మరో నూరో నూట యాభైయ్యో సంపాదించుకోవచ్చు. దీని కంతకీ కారణం మాష్టారు సలహా ఇవ్వటమే

అసలు మా నాన్నగారికీ, మాష్టారికీ మధ్యన పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుంది. అప్పట్లో మాష్టారు నన్ను ఐ. టి. ఐ.లో జాయిన్ అవమనటాన్కి కారణం మా నాన్న గారి మీద ద్వేషమే. ఆ విషయం మాష్టారే ఎవరితోనో అన్నారట. మా వూళ్లో ఐ.టి ఐ ట్రైనింగయిఖాళీగా ఐదారుగురు ఉండేవారు. వాళ్లలాగే నేను ఖాళీగా తిరుగుతాను అనుకున్నారట. అందువల్ల ఆయనకు ప్రయోజనం లేదు కాని,నేను ఖాళీగా ఉండటం మా నాన్నగార్కి ఇబ్బందిగా ఉండవచ్చుననుకుని ఆ రకంగా ఆయన ద్వేషం నామీంచి మానాన్న గారిమీద ప్రయోగిద్దామనుకున్నారు. నేను ఐ. టి. ఐ పూర్తిచేసేప్పటికి మా వూళ్లో ట్రైనింగయిన వాళ్లందరికీ ఉద్యోగాలొచ్చే సాయి. ఆ తర్వాత ఐ. టి. ఐ కి డిమాండు పెరిగిపోయింది. ఆ రకంగా ఆయన ద్వేష మయిన సలహా నా విషయంలో తారుమారయి పోయింది. ఈ విషయాలేం తెలియని నాకు మాష్టారి మీద సదభిప్రాయమే ఉంది.

ఒకనాడెవరో మాష్టారితో అన్నార్ట. మాష్టారూ, మీ పద్మని మన ప్రెసిడెంట్‌గా రబ్బాయి రవికిచ్చి పెళ్లి చెయ్యకూడదాఅని. అంతే!ఆయన మండిపడుతూ, "ఏంటీవెల్డింగ్ చేసుకునేవాడికి, సైకిల్ షాపు పెట్టుకున్న వాడికి పిల్లనిమ్మనెవడు చెప్పాడోయ్! మా పద్మకేం చక్కనిచుక్క. ఏ ఎమ్మే వాడో లేకపోతే మరో డాక్టరో కళ్లకద్దుకుని పరీ చేసుకుంటాడు. కాదూపోదూ అంటే మరో రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే ఇంటర్ చదివేస్తుంది. అప్పుడు అందానికి అందం చదువుకి చదువూ రెండూ వుంటాయి," అన్నారట.

అసలు కారణం ఏంటంటే అదంతా మా నాన్నగారిమీద కోపం అదేస్థానంలో మానాన్న గారుండకపోతే పిల్లనిస్తానని కాళ్లదగ్గరికి వచ్చును అన్నారు ఎవరో.

కాని ఇన్నిజరిగినా మాష్టారి మీద,వాళ్ల కుటుంబం మీదా నాకు సదభిప్రాయమేవుంది. మాష్టార్ని ఇప్పుడు ఇంకో సలహా అడగాలి, అది నా పెళ్లి విషయంలో. ఈ విషయంలో మాష్టారు ఇచ్చే సలహా ఎలాంటిదైనా దాన్ని ఆచరించటానికి సిద్ధపడే మాష్టారి దగ్గరికి వచ్చాను. మాష్టారు అప్పుడే భోజనం

'పుణ్యశీలా ప్రసాద్'

"రాగలహరి"

సీరియల్ ప్రారంభం తేదీకై
పైవారం చూడండి.

# సలహా

పూర్తిచేసుకుని, వక్కపొడి నములుకుంటూ వరండాలోకి వచ్చారు.

'నమస్కారం మాష్టారూ!' అంటూ వినయంగా కుర్చీలోంచి లేచి నిలబడ్డాను. ఆయన మందహాసం చేస్తూ, 'ఆఁ ఏఁహోయ్ కులాసాగా ఉన్నావా! కూర్చో'అంటూ ఆయన ఈజీ చెయిర్లో నడుంవాల్చారు.

"ఏదో మీ దయవల్ల కులాసాగానే ఉన్నానండీ" అంటూ అక్కడున్న కుర్చీలో కూర్చున్నాను.

"ఏమోయ్! ఎలావుంది నీ ఉద్యోగం" అన్నారు.

"బాగానే వుందండీ, ఎటొచ్చీ హోటల్ భోజనం పడటంలేదు" అన్నాను ఏదోవకటి మాట్లాడాలి కదా అని.

ఇంతట్లో భోంచేస్తూ చేస్తూ అంట చేతోనే వాళ్ల అమ్మాయి పద్మ నా గొంతు విని ఇవతలికి వచ్చి చూసి, చిరునవ్వుతోనే పలకరించి మళ్ళా వెళ్లిపోయింది. సమాధానంగా నేనూ నవ్వాను. ఇవేమీ మాష్టారు గమనించలేదు.

"హోటల్ భోజనం ఇంకెన్నాళ్ళు! మీ వాళ్ళు పెళ్ళి చేసేస్తారటగదా! మొన్న పాలెం నుండి ఏదో సంబంధం వచ్చిందని విన్నాను."

"అవునండీ!ఆ విషయంలోనే మిమ్మల్ని సలహా అడుగుదామని వచ్చాను" అన్నాను.

అడుగుదామనుకున్నవిషయం ఆయనే కదిపి నందుకు మనసులోనే కృతజ్ఞత లర్పించు కున్నాను. అప్పుడే లోపట్నుండి పద్మ 'గాద్రేజ్' కుర్చీ తెచ్చుకుని మాకొంచెం దూరంలోనే వేసుకుని 'వారపత్రిక' చదువుతోంది. ఆ అమ్మాయి పుస్తకం చదవటం లేదనీ, మేము మాట్లాడుకునే విషయాలే వింటోందని గ్రహించి నవ్వుకున్నాను.

"అడగనోయ్ దానిదేముంది! సలహా అడగటంలో తప్పేంలేదు కట్నం విషయంలో తగూలొచ్చాయా? పిల్ల నల్లగా వుందనా! ఏమిటి" అన్నారు నవ్వుతూ.

"అదేంకాదు మాష్టారూ! నేనూ ఐ. టి. ఐ లో జాయినయే ముందే ఓ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని మాటిచ్చానండి. కాని వాళ్ల ఫాదర్‌కి నేనంటే సదభిప్రాయంలేదు. అందుకని ఆయన మా పెళ్లికి ఒప్పుకోడేమో అని భయంగా వుంది. మావాళ్లు చూసే

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.

డా॥ పి.వి.కె. రావ్ B A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావ్స్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700 — 1010



పాలెం సంబంధం చేసుకోమని బలవంతం చేస్తున్నారు. అందుకని ముందు నేను వాళ్ళ ఫాదర్ని సంప్రదించి ఏదోలా ఒప్పించి ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుందామని ..."

"చూడబ్బాయ్ వాళ్ళ ఫాదరేం చేస్తున్నా డన్నావ్." అన్నారు.

"నేనింకా అన్లేదండి, ఏదో కాలేజీలో లెక్చరర్."

"సరి, సరి వాళ్లది మనశాఖేనా..."

"మన శాఖే అనుకుంటానండి... సరిగ్గా తెలీదు."

"అనుకుంటున్నావా ... పోనీ అమ్మాయి పేరు గుర్తుందా" అన్నారు నవ్వుతూ.

"జా న క ం డీ" అన్నాను పద్మని గమనిస్తూ.

పుస్తకంలోంచి ఒకసారి త్రుళ్ళిపడ్డట్టు నా వంక చూసింది పద్మ. చిరునవ్వు నవ్వాను ఆ అమ్మాయి మళ్ళా పుస్తకంలోకి తల దూర్చేసింది.

"చూడు రవి! ప్రస్తుతం మీ వాళ్ళు ఎలాగూ పెళ్ళి చేసేద్దామనుకుంటున్నారు. నువ్వా ఎలాగూ వుద్యోగం చేసుకుంటున్నావు, అంటే నీ కాళ్లమీద నువ్వు నిలబడ్డావన్న మాట. ఆ అమ్మాయి నిన్ను పెళ్లి చేసు కుందుకు ఎలాగూ వప్పుకుంది. ఏం" అంటూ ఆగారు

'చెప్పండి' అన్నట్టు ఆయనకేసి చూసాను.

"ఒకవేళ వాళ్ల నాన్నగార్ని అడిగావనుకో, ఆయన వప్పుకోకపోతే ఏంజేస్తావు ?"

"వప్పుకోకపోతే ఆ అమ్మాయి ఇష్టం మీద ఎక్కడికైనా తీసుకువెళ్లిపోయి పెళ్లి చేసుకుంటాను" అన్నాను.

మాష్టారి దగ్గర ఏ విషయం అయినా జంకూ, గొంకూ లేకుండా, ధైర్యంగా మాట్లాడటం నాకలవాటు. ఆ సంగతి ఆయనకీ తెలుసు.

"ఆ పని ముందే చెయ్యటం మంచిదని నా ఉద్దేశం. ఏమంటే ఒకవేళ నువ్వాయన్ని అడిగావనుకో, ఆయన ఒప్పుకోకపోతే, నువ్వా అమ్మాయిని తీసికెళ్లిపోతే, నువ్వే ఆ అమ్మాయిని తీసికెళ్లిపోయినట్లు ఆయనకి ఖచ్చితంగా తెలుస్తుంది. ఆ తర్వాత ఆయన పోలీసు రిపోర్టు గొడవలూ నానా అల్లర్లూ. అంచేత నామాట విని ఆ అమ్మాయిని ఎవరికీ చెప్పకుండా ఏ అన్నవరమో తీసుకుపోయి పెళ్ళి చేసేసుకుంటే ఏ బాధా ఉండదు. ఓ వేళ తర్వాత తెలిసినా చచ్చినట్టు కుక్కిన పేనులా నిమ్మా, ఆ అమ్మాయినీ ఆశీర్వదించి తీరుతాడు. నువ్వడిగితే వాళ్లని సంప్రదించినా, ఒప్పుకోనివాడు ఎలాగూ ఒప్పుకోడు అన్నారు. తర్వాత పాలెం వాళ్ళతో మాత్రం ముందు చెప్పేయ్! మీ సంబంధం చేసుకోమని. లేపోతే వాళ్ళని బాధ పెట్టిన వాడివి అవుతావు." అన్నారు.

"సరే, మాష్టారూ నేనుకూడా మరోసారి ఆలోచుకుని మీరు చెప్పినట్టే చెయ్యటానికి ప్రయత్నిస్తాను" అని మరో గంట అక్కడే కూర్చుని ఏదో లోకాభి రా మా య ణ ం మాట్లాడుకున్నాము. తర్వాత పద్మకీ, వాళ్ళ అమ్మగారికి చెప్పి వెళ్లిపోతూ మాష్టారితో "వెళ్ళొస్తానండీ" అన్నాను. అప్పుడాయన పంచాంగం చూస్తున్నారు.

"సరేనోయ్! వైజాగ్ సా య ం త్ర ం వెళ్తున్నావా ?" అన్నారు పంచాంగంలోకే చూస్తూ.

త్వరలో

రాగజ్వాల

సీరియల్

"లేదండీ!రేపు మధ్యాహ్నం వెళ్తానండి" అన్నాను.

"అయితే రేపుర్రాత్రికే నేచెప్పినట్టు ఆ అమ్మాయిని తీసుకెళ్లి...ఎల్లుండి పంచమీ బుధవారం బాగుంది. ఆరోజు ఏ అన్నవరం లోనే పెళ్ళి చేసేసుకో — అట్నుంచి వచ్చాక ఎప్పుడైనా ఆ అమ్మాయిని నాకు చూపించేం. ఏమంటే, ఈ పెళ్ళి నా చేతుల మీద జరిగిన పెళ్లిలా భావిస్తాను.అందుకని ఏం" అన్నారు.

"తప్పకుండా! అలాగేనండీ" అ ం టూ మెట్లు దిగిపోయాను.

నేను సందు మలుపు తిరిగేవరకూ పద్మ నాకేసే చూస్తోంది.

మాష్టారు తన సలహాకి తనని తానే అభినందించుకున్నారు.

సాయంత్రం నాలుగు దాటింది. సూర్యుడు శాంతపడి యుద్ధాన్ని విరమించుకున్న రాజులా పడమటి కొండ దాటుదామని పరిగెడు తున్నట్టు నడుస్తున్నాడు.

అప్పుడే స్కూలు వదిలారు. పిల్లలు కేరింతాలు, కేకలూ అరుపులతో, ఇళ్ళకి పోతున్నారు. వాళ్ళ వెనుకే మాష్టార్లందరూ మెల్లగా నడుస్తున్నారు.

రంగనాథం మాష్టారు ఇల్లు చేరు కున్నారు ఇంట్లో అలికిడేమీ లేదు. తిన్నగా గదిలోకి వెళ్ళి చేతిలో పుస్తకాలు, కళ్ళద్దాలు టేబిలుమీద ఉంచబోతూండగానే ఆయనకి కాగితం కనబడింది. 'ఏమిటో ఈ కాగితం' అనుకుంటూ కళ్ళద్దాలు తగిలించుకుని కాగితంలోని అక్షరాలకేసి ఆతృతగా చూడ సాగారు.

ఆ వుత్తరం చదువుతున్నంతసేపూ ఆయన ముఖం నిండా క్రోధం, మనసు నిండా బాధ నిండసాగింది.

నాన్నా !

నేను, ప్రెసిడెంట్‌గారి రవి. అంటే నిన్న మిమ్మల్ని సలహా అడిగిన రవి, ఆ రవితో అతన్ని పెళ్లి చేసుకుందికి వెళ్లిపోతున్నాను. రవి ఎవరిచేతో రెండుసార్లు నా పెళ్ళి విషయం మీ దగ్గర కదిపించాడట. మీరు ఇష్టపడలేదని తెల్సుకుని నిన్న మీ దగ్గరికి వచ్చి కథని మార్చి నన్నే జానకిగా పేరు మార్చి మిమ్మల్ని సలహా అడిగాడు మీ సలహా అక్షరాలా పాటిస్తున్నాడు. రవి,నేనూ సెకన్ క్లాసులోనే ప్రేమించుకున్నాం. ఈ పెళ్లికి నువ్వెలాగూ వప్పుకోవని భయపడ్డాను. కానీ నేను ధైర్యం చెయ్యటానికి భయపడ్డాను. కాని రవి మనస్తత్వం మీద నాకు పూర్తి నమ్మకం వుంది. అందుకనే ఆయన వెనుక ధైర్యంగా వె ళ్తు న్నా ను. ఇంతకుముందు వాళ్ళమీదున్న ద్వేషాన్ని మరచిపోయి మమ్మల్ని దగ్గరికి తీసుకుని క్షమించి మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తావు కదూ! ఆశీర్వదిస్తావన్న నమ్మకంతోనే రవి కూడా ధైర్యంచేసాడు.

అమ్మ నేను ఇల్లు వదిలేప్పుడు పక్కవీధిలో అత్తగారింటికి వెళ్లింది. అమ్మ రాగానే విషయం చెప్పి క్షమించమన్నానని చెప్పు.

మేము నువ్వూహించినట్లు అన్నవరం, సింహాచలంలోనూ వుండకపోవచ్చు మేం విశాఖపట్నం వె ళ్లే ప్ప టి కే రవీ వాళ్ళ

ప్రెండ్సందరూ కారుతో సిద్ధంగా మాకోసం వెయిట్ చేస్తూంటారని రవి చెప్పాడు –

క్షమాపణలతో
మీ పద్మ.

## సలహా

ఉత్తరం చదవటం పూర్తిచేసి, ముఖాన్ని పట్టిన చెమట తుడుచుకుంటూ నీర్సంగా కుర్చీలో కూలబడి పోయారు రంగనాధం మాష్టారు.

సూర్యుడు కూడా నీర్సంగా పడమటి కొండల్లోకి నిష్క్రమించాడు.


జుట్టుకు
సిల్కువంటి మృదుత్వము
నిచ్చుటకు నైసర్గిక
ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి. వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటె ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది.
మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది.




స్వస్తిక్
# షికాకాయ్ సబ్బు

ఇందులో షికాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

shilpi dm 25/79 tel